News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :59 | ఖమ్మం | మంగళవారం, ఏప్రిల్ 14, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# జనాభా ఆధారంగా లోక్ సభ సీట్లను పెంచాలని బీజేపీ చూస్తోంది

**మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరు మద్దతిస్తారన్న రేవంత్ రెడ్డి**

**లోక్ సభ సీట్ల పెంపుపై అఖిలపక్ష భేటీలో చర్చించాలని సూచన**

**మహిళా రిజర్వేషన్ల పేరిట జనాభా ఆధారంగా లోక్ సభ సీట్లు పెంచాలని చూస్తున్నారని ఆరోపణ**



జనాభా ఆధారంగా లోక్ సభ సీట్లను పెంచాలని బీజేపీ చూస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ ఆయన ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరు మద్దతిస్తారని ఆయన పేర్కొన్నారు. కానీ లోక్ సభ సీట్ల పెంపు విషయంలోనే భిన్నాభిప్రాయాలు ఉన్నాయని తెలిపారు.

లోక్ సభ సీట్ల పెంపు విషయంపై అఖిల పక్ష భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. లోక్ సభ సీట్ల పెంపు, మహిళా రిజర్వేన్లు వేర్వేరనేది ప్రతి పౌరుడికి తెలుసని అన్నారు. అసెంబ్లీ సీట్లలో మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే దేశం మొత్తం ఆమోదిస్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో జనాభా ఆధారంగా లోక్ సభ సీట్లు పెంచాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు.దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు ఈ విధానం అన్యాయం చేస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో దేశాన్ని బలహీనం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ పార్టీకైనా జాతీయ ప్రయోజనాలే ముఖ్యంగా ఉండాలని అన్నారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం దామాషా పద్ధతి కాకుండా మరో విధానాన్ని అనుసరించాలని కోరారు. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో ఈ అంశంపై ముందుకు వెళ్లాలని సూచించారు.

# ఈ ప్రభుత్వం రైతుల కోసమా.. దళారుల కోసమా?: కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు

**సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీశ్ రావు**

**రైతులు పంటను మద్దతు ధరకు అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన**

**సీఎం, మంత్రులకు రైతుల బాధలు పట్టడం లేదని విమర్శ**



పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందంటూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కోటా పూర్తయ్యిందనే సాకుతో కొనుగోళ్లు నిలిపివేయడంపై అధికారులను నిలదీశారు.

కాంగ్రెస్ హయాంలో రైతులు తమ పంటను మద్దతు ధరకు అమ్ముకోలేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ, కేరళ పర్యటనల్లో బిజీగా ఉంటూ గాలి మోటార్లలో తిరుగుతున్నారని, వారికి నేల మీద ఉన్న రైతుల బాధలు పట్టడం లేదని విమర్శించారు. సదాశివపేట మార్కెట్‌లో ఇప్పటికే కొన్న శనగలను కూడా, బిల్లులు కావడం లేదనే సాకుతో బస్తాలు ఖాళీ చేసి రైతులకు వెనక్కి ఇచ్చేయడం అత్యంత దారుణమని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన 60 వేల క్వింటాళ్ల శనగలను వెంటనే రూ. 5,870 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రతి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు ఆ మాటను 'బోగస్' చేసిందని విమర్శించారు. కనీసం సన్న వడ్లకైనా బోనస్ ఇస్తారో లేదో స్పష్టం చేయాలన్నారు. మొక్కజొన్న, జొన్న, సన్ ఫ్లవర్ కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు పక్క రాష్ట్రాలకు వెళ్లి తక్కువ ధరకే అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు కనీసం 24 గంటల ఉచిత విద్యుత్ కూడా ఇవ్వడం లేదని, కేవలం 10 గంటల కరెంటుతో పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. "కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను కొనరు. ఈ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా?" అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే ఢిల్లీ పర్యటనలు ఆపి, పంట కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సమ్మె సైరన్.. ఏప్రిల్ 22 నుంచి ఆర్టీసీ సమ్మె




తెలంగాణలో సమ్మె సైరన్ మోగింది. ఏప్రిల్ 22 నుంచి సమ్మె చేస్తున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మార్చి 13నే సమ్మె నోటీసు ఇచ్చినా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని తెలిపింది. ఏప్రిల్ 21 అర్ధరాత్రి.. అంటే మొదటి డ్యూటీ నుంచే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతున్నట్లు వెల్లడించింది. ఈ జేఏసీ వెనుక 40 వేల మంది కార్మికుల బలం ఉందని చెప్పారు జేఏసీ నేతలు. కార్మికులంతా ఏకతాటిపై ఉన్నారని... విభజించు పాలించు అనే ధోరణి ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేదే లేదన్నారు. కమిటీ వేశామంటూ కాలయాపన చేయొద్దని..మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలన్నారు జేఏసీ నేతలు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే మేము అడుగుతున్నామని చెప్పారు. కొత్త కోర్కెలేవీ కోరడం లేదని.. ఖాళీగా ఉన్న అన్ని కేటగిరీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను ఇబ్బంది పెట్టే బదిలీలు ఆపి, ఎక్కడి వారిని అక్కడే ఉంచాలన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధం

**ఆదాయం ప్రాతిపదికన సీట్ల విభజన జరగాలన్న రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్‌కే అన్ని సీట్లు ఇవ్వాలా? అని ప్రశ్నించిన బండి సంజయ్**


**రాజ్యాంగ పునాదులను కాంగ్రెస్ బలహీనపరుస్తోందని విమర్శ**



నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. ఆదాయం ప్రాతిపదికన సీట్ల విభజన జరగాలన్న రేవంత్ రెడ్డి వాదనను రాజ్యాంగ విరుద్ధమని కొట్టిపారేశారు. "అత్యధిక ఆదాయం ఇచ్చే ప్రాంతాలకే ఎక్కువ సీట్లు ఇవ్వాలన్నది రేవంత్ రెడ్డి వాదన. అదే నిజమైతే హైదరాబాద్‌కే అన్ని సీట్లూ ఇవ్వాలా? వెనుకబడిన పాలమూరు, ఆదిలాబాద్ వంటి జిల్లాల పరిస్థితి ఏమిటి?" అని సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు నిధులు పంపి, ఇప్పుడు డబ్బు చుట్టూనే సిద్ధాంతాలు అల్లుతున్నారా? అని ఎద్దేవా చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పునాదులను కాంగ్రెస్ బలహీనపరుస్తోందని విమర్శించారు. అంబేద్కర్ జయంతికి ముందే ఆయన ఆశయాలను కించపరిచేలా ముఖ్యమంత్రి మాట్లాడటం బాధాకరమని, అంబేద్కర్ బతికుంటే కాంగ్రెస్‌ను దేశం నుంచి బహిష్కరించేవారని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకమని విమర్శించారు. గత 50 ఏళ్లలో 33 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించిన ఆయన, గతంలో పార్లమెంట్‌లో బిల్లు కాపీలు చించివేసిన ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలతో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకోవడంపై నిలదీశారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచాలని ప్రధాని మోదీ నిర్ణయించారని, ఇది అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయడమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ విభజన రాజకీయాలకు నిదర్శనమని, ఇప్పటికైనా రాజ్యాంగ విలువలపై గౌరవంతో మాట్లాడాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ఈసారి వర్షాలు తక్కువే

## నైరుతి రుతుపవనాలపై ఐఎండీ తొలి అంచనా



దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు, ప్రజలు ఎదురుచూస్తున్న 2026 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ శాఖ (×వీణ) తన తొలి విడత అంచనాలను సోమవారం విడుదల చేసింది. ఈ ఏడాది వర్షాలు సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని, దీర్ఘకాలిక సగటు (ఞాూ)లో సుమారు 90 నుంచి 95 శాతం మధ్య వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సగటున 92 శాతం వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని, ఇందులో 5 శాతం అటూఇటూగా ఉండవచ్చని పేర్కొంది.1971 నుంచి 2020 మధ్య కాలంలోని వర్షపాత డేటా ఆధారంగా, దేశంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 87 సెం.మీ.గా ఉంది. దీని ఆధారంగానే ఐఎండీ తన అంచనాలను వెల్లడిస్తుంది. కాగా, రుతుపవనాల కదలికలు, సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలను మరింతగా విశ్లేషించి, మే చివరి వారంలో సవరించిన అంచనాలను విడుదల చేస్తామని ఐఎండీ తెలిపింది.రుతుపవనాలపై ప్రభావం చూపే కీలక అంశాల గురించి కూడా ఐఎండీ వివరించింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో బలహీనంగా ఉన్న లా నినా పరిస్థితులు ముగిసి, ఎల్ నినో-సదరన్ ఆసిలేషన్ (జుచీూా) తటస్థ స్థితికి మారుతున్నాయని తెలిపింది. అయితే, 'మాన్‌సూన్ మిషన్ క్లైమేట్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్ ' మోడల్ ప్రకారం, నైరుతి రుతుపవనాల సమయంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది. సాధారణంగా ఎల్ నినో ఏర్పడినప్పుడు ఆసియా దేశాలలో వర్షాలు తగ్గి, కరవు పరిస్థితులు తలెత్తుతాయి.

మరోవైపు హిందూ మహాసముద్రంలో ఇండియన్ ఓషన్ డైపోల్ ప్రస్తుతం తటస్థంగా ఉందని, రుతుపవనాల చివరి దశలో ఇది సానుకూలంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది. పసిఫిక్, హిందూ మహాసముద్రాలలోని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు భారత రుతుపవనాలపై బలమైన ప్రభావాన్ని చూపుతాయి కాబట్టి, ఈ రెండు సముద్రాల్లోని పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నట్లు ఐఎండీ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు



తనపై సోషల్ మీడియా వేదికగా సాగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన మంత్రి సీతక్క... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్ల పంపిణీ విషయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, అవి తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ బాధ్యుడిగా ఈ ప్రచారానికి కేసీఆరే జవాబుదారీ వహించాలని ఆమె స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ఫోన్లను పంపిణీ చేసింది. అయితే, ఒక్కో ఫోన్‌ను మార్కెట్ ధర కంటే అధిక మొత్తానికి కొనుగోలు చేసి మంత్రి కమీషన్లు తీసుకున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాయి. దీనిపై మంత్రి ఇప్పటికే వివరణ ఇస్తూ.. ఒక్కో ఫోన్‌ను కేవలం రూ. 11,650కే అత్యంత పారదర్శకంగా కొనుగోలు చేశామని వెల్లడించారు. తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆమె మండిపడ్డారు.తప్పుడు ఆరోపణలతో కూడిన సోషల్ మీడియా పోస్టులను 48 గంటల్లోగా తొలగించాలని నోటీసుల్లో సీతక్క డిమాండ్ చేశారు. తన ప్రతిష్టకు భంగం కలిగించినందుకు కేసీఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని అన్నారు. నిర్ణీత సమయంలో స్పందించకపోతే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# సీతక్క నూ మాజీ ఎమ్మెల్యే గండ్ర మండిపాటు

**వరంగల్:** అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లలో అవినీతి జరిగిందని సోషల్ మీడియా మరియు ప్రతిపక్షంగా అడిగితే "చెప్పులు తెగుతాయి" వంటి వ్యాఖ్యలు చేయడం ఇదేం సాంప్రదాయమని మంత్రి సీతక్క వ్యాఖ్యలపైమాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రి సీతక్క బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి డిమాండ్ చేసారు. రాజకీయాల్లో ఆరోపణలు వస్తేవాటిని ఆధారాలతో సహా నిరూపించాలి గానీ. "చెప్పు తెగుతుంది" వంటి పరుష వ్యాఖ్యలు చేయడం తగదు. తమపై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ.. వాటికి ఎప్పుడూ సముచితంగా సమాధానం ఇచ్చామే తప్ప ఈ విధంగా దూషణలకు దిగలేదు. అధికారంలో ఉండి కేవలం ఆరోపణలు చేయడం సరైంది కాదు.

భూపాలపల్లి గడ్డమీద నేటి ముఖ్యమంత్రి, అప్పట్లో టిపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, నాపై 1400 ఎకరాల భూమి కబ్జా చేశాడని ఆరోపణలు చేశారు.. రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ ఆరోపణలునిరూపించలేకపోయారు .. ఇప్పటికే నేను దానిపై కోర్టులో పరువు నష్టం కేసులు, క్రిమినల్ కేసులు దాఖలు చేశాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు.., కానీ ప్రభుత్వం నుంచిఇలాంటి భాషలో స్పందించడం అనుచితమని అన్నారు.

## మొలంగూర్ లో రోడ్డు భద్రతా అవగాహన, ఉచిత కంటి పరీక్షలు

**హైదరాబాద్** కరీంనగర్ జిల్లా, మానకొండూర్ మండలంలోని మొలంగూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖఊఅ) వద్ద ఏప్రిల్ 15, 2026, సోమవారం నాడు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సిపి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఆటో మరియు లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, యూనిఫామ్ మరియు హెల్మెట్ పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టబడతాయి. ఈ కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతుంది.

## బూరుగుపల్లిలో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సరఫరా ప్రారంభం

**హైదరాబాద్** : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో ఆదివారం, కళ్ళల బండ నుండి బోయినిపల్లి మామిండ్ల బస్టాండ్ వరకు రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాల లైన్ కు విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకరించిన గ్రామ వాస్తవ్యులు కొలుపుల రాజు ఏడిఈ కి, పాలమర్తి వేణుగోపాలచారి కి సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్, ఉపసర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు అంజయ్య, సత్తయ్య, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుపుల ప్రవీణ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇప్పపువ్వు లడ్డూకు పెరిగిన ప్రాధాన్యత

ఇప్ప పువ్వు లడ్డు అత్యంత బలవర్ధకమైన, సాంప్రదాయ ఆరోగ్యకరమైన స్వీట్. ఈ లడ్డూలో సహజ సిద్ధమైన తీపితోపాటు ఇనుము(ఐరెన్), ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. గర్భిణులకు,రక్తహీనత ఉన్న వారికి ఇది చాలా ప్రయోజనకరం. ఈ లడ్డూలో ఔషధగుణాలు కూడా పుష్కలంగా ఉంటంతోపాటు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తినిపెంచుతుంది.ప్రతిరోజూ ఈ లడ్డు తినడం వల్ల 45 రోజుల్లో శరీరంలో రక్తశాతం పెరుగుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. అంతేకాదు రక్తహీనత, నీరసం, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని సూచిస్తున్నారు. దీంతో ఆదివాసీ గిరిజన మహిళలు తయారు చేస్తున్న ఇప్ప పువ్వుల లడ్డూలకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలోని అడవి ప్రాంతంలో వేసవిలో 45 రోజులపాటుమాత్రమే దొరికే ఇప్పపువ్వులను ఆదివాసి, గిరిజనుల ద్వారా సేకరించి, లడ్డూలు తయారీ సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నారు.ఎండిన ఇప్ప పూలు, బెల్లం, వేరుశెనగ, నువ్వులు, నెయ్యి, డ్రైఫ్రూట్స్‌తో పాటు సువాసన కోసం యాలాకులను కలిపి, మిశ్రమంగా చేసి ఇప్పపూల లడ్డూలను తయారు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించిన తర్వాత, ఈ లడ్డూలకు ప్రాచుర్యం విపరీతంగా పెరిగింది. ఇది కేవలం తీపి పదార్థం మాత్రమే కాదు, ఒక ఆరోగ్యకరమైన 'సూపర్ ఫుడ్'గా, శరీరానికి తక్షణమే శక్తినిచ్చే సంప్రదాయకమైన, ఆరోగ్యకరమైన స్వీట్‌గా, మెండుగా ఔషధగుణాలున్న లడ్డూగా ప్రసిద్ధి చెందుతోంది.ఈ లడ్డూలను ఆదిలాబాద్ జిల్లాలో విక్రయించడంతోపాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని శిల్పారా మంలో ఇందిరా శక్తి భవన్‌లో అమ్ముతున్నారు. ఉమ్మడిఆదిలాబాద్ జిల్లాలోని 124 ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల కోసం ఇప్పపు లడ్డూలను సరఫరా చేస్తున్నారు.జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు ప్రతివారం 39 క్వింటాళ్ల ఇప్పపూల లడ్డూలను సరఫరాచేస్తున్నట్లు అధ్యక్షురాలు కుంరా బాగుబాయి తెలిపారు. 17 మందిఆదివాసి గిరిజన మహిళలు ఇప్ప లడ్డూలను తయారు చేస్తూ.. ఉపాధి పొందుతున్నారు. అంతేకాదు మంచి పోషకాలు గల ఇప్పపూల లడ్డూలను తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యానికి దోహదపడుతున్నారు. ఆదివాసి గిరిజనులు వేసవికాలంలో తెల్లవారకముందు అడవికి వెళ్లి సేకరిస్తున్న ఇప్పపువ్వు ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుంది.గిరిజన మహిళలు తయారు చేసే ఇప్పపువ్వు లడ్డూలను తింటే శరీరానికి ఎంతో తక్షణ శక్తి లభిస్తుంది. అంతేకాదు ఇప్ప పువ్వును నేరుగా తింటే బీపీ, షుగర్ వ్యాధులను అరికట్టడంతో పాటు రక్తనాళాలనుకూడా శుభ్రం చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గిరిజనులు తమ దేవతలకు నైవేద్యంగా విప్పపర్క నూనెలతో గారెలను చేసి, దేవతలకు సమర్పిస్తారు.అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన, ప్రస్తుత పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ ఇప్పపువ్వుతో ప్రజలకు ఆరోగ్యంగా ఎంతో మేలు జరుగుతుందని గుర్తించారు. ఇప్పపూలు తినడంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందనిసంకల్పించారు. ఇప్పపువ్వు లడ్డూలను తయారుచేసి ప్రజలకు అందిస్తే కొంతమేరకు ఆరోగ్యం మెరుగుపడుతుందని భావించి, ఇందుకు ఆదివాసి గిరిజన మహిళలను ఎంపిక చేశారు.ఎంపిక చేసినమహిళలకు ఇప్ప పూలతో లడ్డూలు తయారీపై శిక్షణ ఇప్పించారు. లడ్డూల తయారీకి ఇప్ప పూలను సేకరించేందుకు, ఇందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేసుకునేందుకు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయంఅందించారు. దీంతో ఇప్ప పూల లడ్డూలను తయారీ చేస్తూ విక్రయిస్తున్నారు.ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఇప్ప పూల చెట్లు తగ్గిపోతున్నాయని కొంతమంది గిరిజనులు దివ్య దేవరాజన్ దృష్టికితీసుకొచ్చారు. దీంతో హరితహారం నర్సరీలో ఇప్ప పూల మొక్కలను పెంచాలని సూచనలు చేశారు. నర్సరీలో పెంచిన మొక్కలను చేనులో నాటే విధంగా మొక్కల సరఫరాను నాగోబా ఆలయంలో పంపిణీచేయించారు. కలెక్టర్‌గా పంపిణీ చేసిన మొక్కలను గిరిజనులు చేను గట్లపై నాటుకున్నారు. అవి పెరుగుతున్నాయి..12 మంది స భ్యులతో ఏర్పడిన సంఘం ద్వారా 17 మందికి ఉపాధి కల్పిస్తున్నామనిబాగుబాయి తెలిపింది. ప్రతి మహి ళకు నెలకు రూ.15 వేలు చెల్లిస్తున్నామన్నారు. ఉట్నూర్‌లో తయారుచేసిన ఇప్ప పూల లడ్డూలను రాష్ట్ర రాజధానిలోని శిల్పారామంలోని ఇందిరా శక్తి భవన్‌లోని 41గదిలో విక్రయి స్తున్నా మని తెలిపారు. ఇక్కడ తయారుచేసిన లడ్డూలను ప్రతిరోజూ పంపించి విక్రయిస్తున్నామని ఆమె తెలిపింది. గ్రామాల్లో రూ.100 చొప్పున కేజీ ఇప్పపువ్వును ప్రస్తుతం సేకరిస్తున్నామని ఆమె తెలిపారు.

# రోడ్డు భద్రత, ప్రతి ఒక్కరి బాధ్యత





ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. - ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు.కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా తెలంగాణ

**హైదరాబాద్, ఏప్రిల్ 13 ,** తెలంగాణ ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 35 అడిక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ కేంద్రాలను ప్రారంభించింది. గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక ఎస్ఐసీయూ, కౌన్సెలింగ్‌కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. ు+ూచీదీ అందించే అత్యాధునిక కిట్‌ల ద్వారా 12 రకాల డ్రగ్స్‌ను నిమిషాల్లోనే గుర్తిస్తున్నారు. బాధితులకు 6 వారాల పాటు పునరావాసం కల్పిస్తూ..చట్టపరమైన నిబంధనల ప్రకారం చికిత్స అందించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.ఇప్పటికే నార్కోటిక్ విభాగంతో పాటు ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి మత్తుపై ఉత్తుపాదం మోపుతోంది. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్విహిస్తూ.. గంజాయి, కొకైన్ ఇతర డ్రగ్స్ ముఠాలను కట్టడి చేస్తున్నారు.ఇటీవల కాలంలో చాలా చోట్ల దాడులు నిర్వహించి పలువుర్ని అరెస్టు చేశారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం ఒక సామాజిక విపత్తుగా మారుతున్న తరుణంలో.. తెలంగాణ ప్రభుత్వం సంచలననిర్ణయం తీసుకుంది. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల వ్యసనం నుంచి ప్రజలను కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా 35 రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు.. అన్ని జిల్లాల్లోనూ ఏకకాలంలో వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు.తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సహకారంతో ఈ కేంద్రాల్లో మల్టీ-డ్రగ్ టెస్ట్ కిట్‌లనుసరఫరా చేశారు. ఈ కిట్‌ల ద్వారా గంజాయి, ఓపియాయిడ్స్, కొకైన్, యాంఫెటమైన్స్ వంటి దాదాపు 12 రకాల మాదకద్రవ్యాలను మూత్ర పరీక్ష ద్వారా కేవలం నిమిషాల్లోనే గుర్తించవచ్చు. గాంధీ ఆసుపత్రిసైకియాట్రీ హెచ్‌వోడీ డాక్టర్ కె. అనుపమ తెలిపిన వివరాల ప్రకారం.. కిట్‌లో ఎరుపు గీత కనిపించకపోతే సదరు వ్యక్తి డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారిస్తారు. అయితే ఇవి కేవలం ప్రాథమిక పరీక్షలు మాత్రమే.అవసరమైతే మరిన్ని లోతైన క్లినికల్ పరీక్షలు నిర్వహిస్తారు. గత రెండు రోజుల్లో 90 మందికి పరీక్షలు చేయగా.. సుమారు 40 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.తీవ్రమైన వ్యసనానికిగురైన వారు లేదా మత్తు పదార్థాలు అందక శారీరకంగా ఇబ్బంది పడే వారి కోసం సబ్‌స్టెన్స్ ఇంటాక్సికేషన్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఇది ఐసీయూ తరహాలోనే పనిచేస్తుంది. డ్రగ్స్ మానేయడం వల్లవచ్చే ఫిట్స్, స్పృహ కోల్పోవడం వంటి పరిస్థితుల్లో రోగులను ఇక్కడ చేర్చుకుని నిరంతర పర్యవేక్షణలో చికిత్స అందిస్తారు. పోలీసులు

తీసుకొచ్చే నిందితుల విషయంలో ప్రభుత్వం పక్కాగా నిబంధనలుఅమలు చేస్తోంది. నిందితులను పరీక్షల కోసం ఫారమ్ ూతో తీసుకొస్తారు. ఫలితాలను ఫారమ్ దీలో నమోదు చేస్తారు. నిందితుడు చికిత్సకు అంగీకరిస్తే ఫారమ్ జ ద్వారా అడ్మిషన్ ప్రక్రియచేపడతారు.చికిత్స తర్వాత రోగులను డ్రగ్ అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్స్‌కు పంపిస్తారు. ఇక్కడ ఆరు వారాల పాటు నిపుణుల పర్యవేక్షణలో కౌన్సెలింగ్, ఫ్యామిలీ థెరపీ, నార్కోటిక్స్ అనానిమస్ వంటి గ్రూప్‌సెషన్లు నిర్వహిస్తారు. వ్యసనం అనేది ఒక వ్యాధి అని దానిని చికిత్స ద్వారా నయం చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది యువత తిరిగి సాధారణజీవితం గడిపే అవకాశం కలుగుతుందని అంటున్నారు.


# ఎల్పీజీ కష్టాలకు చెక్...

**హైదరాబాద్, ఏప్రిల్ 13,** :
పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఎల్పీజీ సరఫరాలో తలెత్తే ఇబ్బందులను అధిగమించడానికి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పైపుల ద్వారా సహజ వాయువు పంపిణీని ప్రభుత్వం వేగవంతం చేసింది.

గోదావరి బేసిన్ నుంచి పూడూరు ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను తీసుకుని ఇళ్లకు సరఫరా చేసేందుకు భాగ్యనగర్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు సిద్ధమవుతున్నాయి. పైప్‌లైన్ల నిర్మాణానికి 24 గంటల్లోనే వాట్సప్

ద్వారా అనుమతులు ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఇరాన్-ఇజ్రెయిల్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ప్రస్తుతం గ్యాస్ కొరత ఏర్పడింది. బుక్ చేసిన నెల రోజులకు కూడా సిలిండర్‌దొరకని పరిస్థితి. గ్యాస్ కోసం ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇంధన భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం ఎల్పీజీసరఫరాకు ఆటంకాలు కలగకుండా ఉండేందుకు.. పైపుల ద్వారా సహజ వాయువును నేరుగా ఇళ్లకు సరఫరా చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ శివారుజిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్‌లో ఈ ప్రాజెక్టును వేగవంతం చేస్తోంది.ఈ భారీ ప్రాజెక్టుకు మూలం గోదావరి బేసిన్. కాకినాడ నుంచి ముంబై మీదుగా అహ్మదాబాద్ వరకు సాగే ప్రధాన గ్యాస్ పైప్‌లైన్ మేడ్చల్‌జిల్లా పూడూరు గ్రామం మీదుగా వెళ్తోంది. ఇక్కడ ఉన్న ఎల్పీజీ నిల్వ ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను సేకరించి అక్కడి నుంచి భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీ లిమిటెడ్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు పంపిణీ చేయనున్నాయి. దీనివల్ల సిలిండర్ల బుకింగ్, డెలివరీ కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదు. ప్రాజెక్టు వేగంగా పూర్తి కావడానికి రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్లు సి.నారాయణరెడ్డి, మనుచౌదరిలుప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. పైప్‌లైన్ల నిర్మాణానికి రోడ్లు తవ్వాల్సి ఉంటుంది. దీని కోసం దరఖాస్తు చేసిన 24 గంటల్లోనే అనుమతులు ఇచ్చేలా ప్రత్యేక కమిటీని నియమించారు.అనుమతులప్రక్రియను సులభతరం చేస్తూ ఒక ప్రత్యేక వాట్సప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఏజెన్సీలు తమ దరఖాస్తులను ఇందులోనే పంపవచ్చు. మొదటి విడతలో భాగంగా సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని తొమ్మిది మున్సిపాలిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పీఎన్‌జీ వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా.. సురక్షితంగా నిరంతరాయంగా అందుబాటులో ఉంటుంది.గృహ వినియోగదారులతో పాటు అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, రెస్టారెంట్లకు కూడా ఈ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ పైప్‌లైన్ నెట్‌వర్క్ పూర్తయితే.. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఇంధన వినియోగం సరికొత్త పుంతలు తొక్కనుంది.

# తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన టెమ్రీస్ నారాయణఖేడ్ జూనియర్ కళాశాల విద్యార్థిని : ఆమెన తబస్సుం



**ఏప్రిల్ (13) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**
తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో బై.పి.సి (దీఖూజ) ఆంగ్ల మాధ్యమం విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, నారాయణఖేడ్ లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థిని ఆమెన తబస్సుం కల్హేర్ మండలం సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో టాపర్‌గా నిలిచింది. తన నిరంతర కృషి, అంకితభావంతో ఆమె ఈ అరుదైన ఘనత సాధించింది. ఆమెన తన పదో తరగతిలో 10/10 ‡ూా సాధించగా, ఇంటర్ మొదటి సంవత్సరంలో 437/440 మార్కులు, తాజాగా వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 994/1000 అత్యధిక మార్కులను సొంతం చేసుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె సాధించిన ఈ మార్కులు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాయి. తన విజయం వెనుక తల్లిదండ్రులు ఇంతియాజ్ బేగ్ , ఆయెష బేగం ప్రోత్సాహం మరియు కాలేజీ ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల ,ఇతర ఉపాధ్యాయులు అందించిన బోధన ఉందని విద్యార్థిని తెలిపింది. భవిష్యత్తులో డాక్టర్ అయి, గ్రామీణ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఆమె వెల్లడించింది."మీ అద్భుతమైన రచన శైలి మరియు అంకితభావంతో మీరు ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణం. ఆమే భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నారు తల్లిదండ్రులు.
"మీ విజయం నిరంతరం కొనసాగాలి. మీరు ఇంకా ఉన్నత స్థానాలకు చేరాలి."

# అబ్బా.. మినీ వాటర్ ప్లాంట్



**సీ కే న్యూస్** పెబ్బేర్ పరిధిలో మూడో వార్డులో ఉన్న మినీ వాటర్ ప్లాంట్ పేరుకే మినీ వాటర్ ప్లాంట్ పనిలో జీరో పనిచేయక చాలా నెలలు కాబోతున్న పట్టించుకునేవారు లేకపోయారు. మూడో వార్డులో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నాం అని .. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు, తక్షణమే వాటర్ ప్లాంట్ పనిచేసే విధంగా శ్రద్ధ వహించాలని మూడో వార్డు ప్రజలు కోరడం జరిగింది..

# వారిధాన్యం కొనుగోలు కేంద్రాని ప్రారంభించిన సర్పంచ్, సాయి కుమార్

- సన్న వడ్లలకు 500 బోనస్



**ఏప్రిల్ 13 (సీ కే న్యూస్) చేగుంట:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ధాన్యం సేకరణ కారిక్రమం,చేగుంట మండల వడియారం గ్రామంలో,ధాన్యం కొనుగోలు కేంద్రానీ ప్రారంబించిన సర్పంచ్, వారు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధరతో పాటు పారదర్శకంగా చెల్లింపులు అందేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు గ్రామీణ రైతులకు పెద్ద ఊరటనిస్తున్నాయని వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ తెలిపారు.
సోమవారం మండలంలోని వడియారం గ్రామంలో ఐకేపీ, సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది, రైతులు దళారుల చేతిలో మోస పోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ,సొసైటీల ద్వారా సెంటర్లను ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం లో తేమ శాతం 17కి మించకుండా ఉండాలని బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు.తూకం వేసిన తర్వాత ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖతాల్లో డబ్బులు
జమ చేయడం జరుగుతుందన్నారు. ఎ గ్రేడ్ రకం మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 తో పాటు సన్న రకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట సొసైటీ సీఈఓ సందీప్, పంచాయితీ కార్యదర్శి విజయ్ పాల్ రెడ్డి, ఐకేపీ సీసీ శ్వేతా, డైరెక్టర్ రమేష్, పాలకవర్గ సభ్యులు గయాజ్, అనిల్, గ్రామ నాయకులు రాజు, నదీమ్ ,మహేష్ నిర్వహకులు అశోక్, లక్ష్మణ్ రైతులు పాల్గొనారు,

# మృత్యుపాశాల్లా వేలాడుతున్న 11 కేవీ తీగలు

- ప్రమాదం జరిగాకే స్పందన -- ముందస్తు చర్యలు ఎక్కడ?"
- తీగలు తొలగించాలంటే డబ్బులా? మరి ప్రాణాల విలువ ఎంత చెప్పండి!
- వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ తీగలు... తొలగించాలంటే డబ్బులు డిమాండ్
- ప్రాణహాని మధ్య కూలీలు పనులు -- అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం





**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 13 2026:** ఏన్కూరు మండలం నాచారం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 437లో రైతు బానోత్ పంతులు గల వ్యవసాయ పొలంలో వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ తీగలు తీవ్ర ప్రాణహాని పరిస్థితులు సృష్టిస్తున్నాయి. కరివేపాకు తోట మధ్యగా పోల్ నెంబర్లు 70–72 మధ్య సుమారు అర కిలోమీటర్ మేర ఈ తీగలు నిరుపయోగంగా ఉండి నేలకు దగ్గరగా వేలాడుతున్నాయి.
గాలి, వర్షాల సమయంలో మరింత దిగువకు వంగి ప్రమాదకరంగా మారుతున్న ఈ తీగలు ఎప్పుడైనా ప్రాణాంతక ప్రమాదానికి దారి తీసే అవకాశముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులను సంప్రదించినప్పటికీ, "అక్కడ ఎలాంటి సమస్య లేదు" అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. సమస్యను వివరించినా సీరియస్‌గా తీసుకోకుండా తేలికగా కొట్టేస్తున్నారని వాపోతున్నారు.
ఇక ఈ తీగలను తొలగించాలని కోరితే డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న సమస్యను కూడా లాభాపేక్షతో చూడటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.
పొలంలో ప్రతిరోజూ 20 నుంచి 30 మంది కూలీలు వ్యవసాయ పనులు నిర్వహిస్తున్నారు. నేలకు దగ్గరగా ఉన్న హైటెన్షన్ తీగలు ఎప్పుడైనా తగిలే ప్రమాదం ఉండటంతో కూలీలు భయాందోళనకు గురవుతున్నారు.
అదే సమయంలో, ఎండాకాలం కావడంతో పశువులను మేతకు వదిలే పరిస్థితి ఎక్కువగా ఉంటుంది. ఈ పొలాల పరిసర ప్రాంతాల్లో పశువులు స్వేచ్ఛగా తిరుగుతూ ఉండగా, వేలాడుతున్న విద్యుత్ తీగలు వాటికి కూడా ప్రాణహాని కలిగించే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. అనుకోకుండా తీగలు తగిలితే పశువులు మృతి చెందే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
"ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు?" అంటూ స్థానిక రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రజల ప్రాణాలు, పశువుల భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిరుపయోగంగా ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలను తొలగించి ప్రమాదాన్ని నివారించాలని కోరుతున్నారు. లేకపోతే ఈ నిర్లక్ష్యం ఎప్పుడైనా విషాదానికి దారి తీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# రోడ్డు భద్రతపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన -- ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం.



జిల్లా కలెక్టర్ అంకిత్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13,** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం చుంచుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి వారం వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు డీ–అడిక్షన్ మరియు కౌన్సిలింగ్ సేవలను కూడా అందుబాటు లోకి తీసుకువచ్చామని చెప్పారు.
జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వాములుగా చేసుకుంటూ అవగాహన కల్పిస్తున్నామని అన్నారు . రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి రోజు అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని అన్నారు . ఈ గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.
ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించడం, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే ప్రమాదాల సమయంలో అంబులెన్స్ సేవలు సమయానికి అందుబాటులో ఉన్నాయా, సమీప ఆసుపత్రులకు కనెక్టివిటీ ఎలా ఉందనే అంశాలను కూడా ఈ గ్రామసభల ద్వారా సమీక్షిస్తున్నామని వివరించారు.
పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్క శాఖకు సంబంధించిన విషయం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని అన్నారు.
కొన్ని జిల్లాలో అమలు చేస్తున్న "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" వంటి వినూత్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, అలాంటి ఆలోచనలను మన జిల్లాలో కూడా అనుసరించాలని సూచించారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని , వీటిపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.
అన్ని శాఖలు సమన్వయంతో ఈ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ భూక్య శాంతి శ్రీ, తాసిల్దార్ నాగరాజు, పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిర్లాపురం గ్రామంలో'అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్.రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిర్లాపురం గ్రామం పంచాయతి కార్యాలయంలోని చింతకానిపోలీసుల ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అధ్యక్షతన సోమవారం 'అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలోభాగంగా గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు.
మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాలు, ఎండలు, విపత్తులు.. ఏ పరిస్థితుల్లోనైనా పోలీసులు ప్రజల కోసం అంకిత భావంతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు.
పడినచోట ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి పోలీసులు గౌరవం అందిస్తున్నారని, ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని తెలిపారు.
'అర్రివ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గ్రామ సెక్రెటరీ ఉమారాణి, గ్రామ ఉపసర్పంచ్, గోగుల నాగమణి నరసింహారావు, గోద రాధమ్మ, వెంకయ్య, రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా ముదిగొండ మండల పరిధిలో కేర్చిపల్లి గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, తెలంగాణ ప్రభుత్వం విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారు, తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేష్ గారు,మాజీ మార్కెట్ చైర్మన్ కునపూరి కవిత గారు, గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు గారు , ఉప్ప సర్పంచ్ దయ్యాల మల్లేశం, పెద్ద కురుమ దయ్యాల యాదయ్య, శేలోజు చిన్నం శ్రీరాములు, కురుమ సంఘం అధ్యక్షులు బర్మా బుచ్చయ్య, కురుమ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనీ విజయవంతం చేశారు.

# కొత్తవారికి అవకాశం ఇవ్వండి ఎమ్మెల్యేకు విన్నపం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 13.** నేను అనగా వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్యను పత్రిక విలేకరులకు తెలియజేయునది ఏమనగా నేను గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీకి సేవలు అందించాను కానీ కొన్ని నా వ్యక్తిగత కారణాల వల్ల పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాను పార్టీకి పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు నేను ప్రస్తుతం సిద్ధంగా లేనందున నేను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని పత్రికా మిత్రులకు తెలియజేస్తున్నాను,
ఇప్పటి వరకు నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ మిత్రులకుకృతజ్ఞతలుతెలియజేస్తున్నాను కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండలం పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య.

# పందిళ్ళపల్లిలో ఎస్బీఐ బ్రాంచ్ ప్రారంభం

**సేవలను సద్వినియోగం చేసుకోవాలి: రీజనల్ మేనేజర్ రాజశేఖర్**

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) నూతన బ్రాంచ్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్బీఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో పొదుపు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత మొత్తాన్ని బ్యాంకుల్లో పొదుపు చేయాలని చెప్పారు. అవసరాల సమయంలో ఆ పొదుపు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఖాతాదారులు తమ అవసరాలకు అనుగుణంగా రుణాలు తీసుకుని, వాటిని సకాలంలో చెల్లిస్తే బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో పందిళ్ళపల్లిలో ఎస్బీఐ బ్రాంచ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బ్రాంచ్ ఏర్పాటుకు లింగం రాంబాబు చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ కొత్త బ్రాంచ్ ద్వారా పందిళ్ళపల్లి మాత్రమే కాకుండా బొప్పారం, గాంధీనగర్, అనంతసాగర్, మత్తేపల్లి, రామకృష్ణాపురం గ్రామాల ప్రజలు కూడా లాభపడాలని ఆకాంక్షించారు. ప్రజల ఆర్థిక అవసరాల కోసం ఎస్బీఐ అనేక వినూత్న పథకాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనం ప్రభాకర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ నిషార్, చీఫ్ మేనేజర్లు ఫయాద్, రాంబ్రహ్మం, శ్రీలక్ష్మి, క్యాషియర్ హాఫీజ్ భాష, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు, గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం, బొప్పారం సర్పంచ్ ఎస్.కె రహమతుల్లా, వివిధ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జగన్నాధపురం గ్రామంలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్ ఆధ్వర్యంలో రోడ్డుభద్రతపైఅవగాహన కార్యక్రమాన్ని జగన్నాధపురం గ్రామంలో అరైవ్-అలైవ్ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో వివరించారు.

ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న, ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి,వార్డు సభ్యులు తోటకూరి హరీష్,కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్, తన్నీరు పుల్లారావు, ముల్లంగి కోటయ్య, గుడిపూడి నరసింహారావు, అలవాల నాగేశ్వరరావు, యర్రమల ప్రసాద్, ఎస్ కే సైదా,అంగన్వాడి టీచర్ కాసిమాల వెంకమ్మ,ఆశ బందెల అరుణ,ఎరుకల వెంకటేష్, కాశీమాల శ్రీను,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్చగాని సత్యవతమ్మ దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు:మడుపల్లి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పర్చగాని వీరబాబు తల్లి పర్చగాని సత్యవతి దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళిలు అర్పించారు... ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరీదు రామకృష్ణ, సేవాదళ్ అధ్యక్షులు పర్చ గాని సతీష్, మడుపల్లి నాగేశ్వరావు, పర్చగాని వెంకటేశ్వర్లు, మోచర్ల వెంకటేశ్వరావు, వలపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి సర్పంచ్ పర్చ రామచంద్ర రావు




చిన్నమండవ గ్రామంలో అరైవ్- అలైవ్ కార్యక్రమం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని చిన్నమండవ గ్రామంలో సర్పంచ్ పర్చ రామచంద్రరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా,రోడ్డు భద్రతపై ఆవహన కార్యక్రమం నిర్వహించారు ... ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్ల భద్రత నియమాలను పాటిస్తూ ఉండాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు స్పీడ్ వెళ్ళకూడదని మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని,ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మరియు ప్రతి ట్రాక్టర్ వెనుక రేడియం స్టిక్కర్ అంటించాలని , తప్పనిసరిగా ప్రతి వాహననికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు లైసెన్స్ ఉన్న డ్రైవర్ నే నియమించుకోవాలని తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు రాచకొండ అంజయ్య, గుండ్ల రాంబాబు ,గుండ్ల భూషమ్మ గుంటిఅరుణ, లింగ నిర్మల మరియు గ్రామస్తులు జొన్నలగడ్డ పుల్లారావు ,తుపాకుల లక్ష్మీనారాయణ ,మద్దెల అంజయ్య,బండి కోటయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రనీ ప్రారంభించిన, సర్పంచ్ నర్సింలు



ఏప్రిల్ 13 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండల్ పెద్ద శివనూర్ గ్రామం లో ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుల కోసం ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రం ను , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు అధికారులతో కలిసి ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నర్సిములు , అనంతరం రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు కాకుండా, ప్రభుత్వ ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని దళారులను అమ్మి మోస పోవద్దన్నారు రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు. అనంతరం సిసి స్వామి మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు ఐకెపి సెంటర్ ద్వారా 19 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు,ఈ కార్యక్రమం చేగుంట ఎఎంసి డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, బాల్ రెడ్డి,సెక్రటరీ ప్రశాంత్,సీసీ స్వామి, వార్డు సభ్యులు బండారి రాములు, వి ఓ ఏ పద్మ,కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజాసేవే మా లక్ష్యం: ప్రజావాణిలో డీఎస్పీ బాలాజీతో ప్రజల నేరుగా సంభాషణ



సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి:ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు 06 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ గారికి నేరుగా వినిపించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వినడం మరియు వాటికి తక్షణ పరిష్కారం చూపడం పోలీసుశాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చట్టబద్ధంగా వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.


ప్రజలు ఎటువంటి భయంకరంగా లేకుండా తమ సమస్యలను ముందుకు తీసుకురావాలని, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసుశాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఈ రోజు అందిన ఫిర్యాదులు:
భూ వివాదాలు -- 03
పరస్పర గొడవలు -- 03

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే తమ లక్ష్యమని డీఎస్పీ బాలాజీ తెలిపారు.

## ఉపముఖ్యమంత్రి చొరవతో కోటి యాభై లక్షల నిధుల తారు రోడ్డు మంజూరు

సికె. న్యూస్, చింతకాని ప్రతినిధి :చింతకాని గ్రామం తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ కృషితో చింతకాని గ్రామానికి చెందిన తూము బిక్షం చేను వద్దనుండి కోలా పుల్లయ్య చేను వరకు తారు రోడ్డు నిర్మాణమునకు కోటి 50 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగినది రైతుల కోసం కృషి చేసినటువంటి మడుపల్లి భాస్కర్ గౌడ్ కు అక్కడ ఉన్న పంట చేలు రైతులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం





ఏప్రిల్ 13 సీ కే న్యూస్ చేగుంట : చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల లో ప్రతిభ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ తెలిపారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో పల్లవి కి 953, మాదేహ అస్మాస్ కు 945,కంప్యూటర్ సైన్స్ లో హేమలత 953,సారిక 931,ఎంపీసీ మొదటి సంవత్సరం నవ్య 451, ఇందుశ్రీ ,449,కార్తీక్ హెచ్ ఈ సి లో 441, మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ .ప్రతిభ సాధించిన విద్యార్థులకు కళాశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి.
- ఎస్పీ రోహిత్ రాజు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ఏప్రిల్ 13,పోలీసుల ఆధ్వర్యంలో ఎం సి బి టి ఐటిఐ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరివె- ఆలివ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్రివే- ఆలివ్-2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరు రోజుల పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రిండానికి ఏర్పాటు చేసిన అరీవే ఆలివ్ క్యాంపెయిన్-2026లో భాగంగా సోమవారం నాడు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్దినీ,విద్యార్థులు పాల్గొన్నారు.సుమారుగా 300 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. ఎస్పీతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ సుజాత,ఆర్టీఓ వెంకటరమణ,స్థానిక కార్పొరేటర్ నూకల సరిత,మెడికల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్,మొహమ్మద్ అలీ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్,ఎస్సైలు నాగరాజు జీవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి విద్యార్థులకు వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రిచ్చవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.

## రోడ్డు భద్రత పై అవగాహనా

- ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని
- చింతకాని ఎస్సై వీరేందర్




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, మరణాల రేటును తగ్గించేందుకు రోడ్డు భద్రత నియమాలు పాటించేలా ప్రజలను సమాయత్వం చేసేందుకు ఈరోజు చింతకాని మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం అరైవ్ అలైవ్ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకాని నుండి జగన్నాధపురం వెళ్లే మార్గమధ్యంలో రోడ్లపై అడ్డుగా వున్న చెట్ల పొదలను తొలగించి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టినట్లు

ఈ కార్యక్రమంలో వైరా సీఐ వెంకట ప్రసాద్, చింతకాని సర్పంచ్ మనోహర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో రోడ్డు సేఫ్టీ కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.